క్లుప్తంగా

మల్లికార్జున్‌కు డాక్టరేట్



ధర్మసాగర్ : మండలంలోని ఎల్కుర్తి గ్రామానికి చెందిన బేరె మల్లికార్జున్‌కి కెరీర్ పాయింట్ యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రకటించింది. 'నావెల్ వాలిడేటెడ్ ఆర్‌పీ హెచ్‌పీ ఎల్‌సీ మెథడ్ ఫర్ ఎస్టిమేషన్ ఆఫ్ గ్లిబురైజ్(గ్లిబెన్‌క్లమయిడ్)రోసిగ్లిటజోన్ అండ్ గ్లిమిపిరిడ్ ఇన్ ఫార్మసిటికల్ డోసేజ్ ఫామ్ అండ్ ఇన్ రాట్ ప్లాస్మా' అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి మల్లికార్జున్‌కి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. ప్రొఫెసర్ పాశం వెంకన్న పర్యవేక్షణలో మల్లికార్జున్ పీహెచ్‌డీ పూర్తిచేసి డాక్టరేట్ అందుకున్నారు.

ఓఆర్‌ఎస్ ప్యాకెట్ల పంపిణీ



నడికూడ : ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో నాగుర్ల యువసేన నాయకులు బుధవారం హమాలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. నాగుర్ల యువసేన నాయకుడు, ఆర్‌ఎంపీ లోకటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల ట్రాక్టర్ బోల్తా

పర్వతగిరి: మండలంలోని భట్టుతండా గ్రామంలో జాతీయ ఉపాధి హామీ కూలీ పనులకు వెళ్తున్న ట్రాక్టర్ బుధవారం ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ ఘటనలో 9 మందికి స్వల్ప గాయాలు కాగా ఒకరికి మెడకు, వీపు భాగంలో గాయం కావడంతో ఏనుగల్ ప్రాథమిక కేంద్రంలో ప్రథమ చికిత్స అందించిన అనంతరం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. కాగా, ఎనిమిది మంది డిశ్చార్జి కాగా ఒకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రాణనష్టం జరుగకపోవడంతో కూలీలు ఊపిరి పీల్చుకున్నారు. ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటన తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఆస్పత్రికి వెళ్లి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకుని కూలీలను పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా కల్పించారు.

పర్వతగిరిలో కంటి వైద్యశిబిరం

పర్వతగిరి: ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం వరంగల్ వారి ఆధ్వర్యంలో బుధవారం శరత్ మాక్స్ విజన్ సహకారంతో మండలంలోని పర్వతగిరి, పెద్దతండాలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సుమారు 150మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, తీవ్రమైన కంటి చూపు సమస్యతో బాధపడుతున్న వారిని మెరుగైన వైద్యం కోసం ఆపరేషన్లు చేయించాలని వైద్యులు సూచించారు. ఆపరేషన్లు కూడా శరత్ మాక్స్ విజన్ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో శిబిరం కో ఆర్డినేటర్స్ గుంశావలి, సాగర్, శ్రీజ ఆప్తోమాజీ, అనూష, హెల్త్ కమ్యూనిటీ వర్కర్ ఊర్మిళ, ప్రజ్వల్ కార్యకర్తలు సుజాత, వెంకన్న, సైకిలాబ్‌బాబు, యాకయ్య, భద్రునాయక్, శ్రీనివాస్, వేణు, వెంకటలక్ష్మి, మౌనిక, కోమల, మమత, ఐషా, తదితరులు పాల్గొన్నారు.

11కేవీ విద్యుత్ తీగలను తొలగించాలి

నల్లబెల్లి: ఇంటి నిర్మాణాలకు అడ్డుగా ఉన్న 11 కేవీ తీగలను తొలగించాలని ఏబీఎస్‌ఎస్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, టీడీవీవీ జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముచ్చింపుల గ్రామంలో బొట్ల మొగిలి, కొయ్యడ కుమారస్వామి, ముచ్చింపుల తండాలో ఆంగోత్ సురేందర్ ఇళ్లు నిర్మించుకోకుండా 11 కేవీ కరెంట్ తీగలు అడ్డుగా ఉన్నాయన్నారు. ఈ తీగలను తొలగిస్తూ ఇంటి నిర్మాణాలకు సహకరించాలని కోరారు. టీఎస్ ఎన్‌పీడీసీఎల్ ఏఈ రవళికి వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో రఘు నాయక్ పాల్గొన్నారు.

రేపటి నుంచి సమ్మర్ క్యాంప్‌లు

న్యూశాయంపేట : వరంగల్ గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (జీఐఓ) ఆధ్వర్యంలో ఈనెల 10 నుంచి 22 వరకు సమ్మర్ ఇస్లామిక్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నట్లు జీఐఓ బాధ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంప్‌లో ముఖ్యంగా 13 నుంచి 30 సంవత్సరాల మధ్య గల బాలికలకు ఖురాన్ డిజైర్డ్ పర్సనాలిటీ, ఇన్‌స్పైరింగ్ స్టోరీలు, స్కిల్ డెవలప్‌మెంట్, మోటివేషన్ క్లాసులు తదితర వాటిపై తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వరంగల్ నగరంలోని ఎల్‌బీ నగర్, మండిబజార్, మసూమ్ అలీ స్ట్రీట్ ప్రాంతాల్లో క్యాంప్‌లు ఉంటాయన్నారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందచేస్తామన్నారు. పూర్తి వివరాలకు 93989 10253, 81060 94070 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

18న చిత్రకళా పోటీలు

హన్మకొండ చౌరస్తా : ఈ నెల 18న వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లో చిత్రకళా పోటీలను నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు ప్రొఫెసర్ సురేష్‌లాల్ తెలిపారు.

నోరూరిస్తున్న తాటిముంజలు

- వనం వద్దకు క్యూ కడుతున్న పట్టణ, గ్రామీణప్రాంత ప్రజలు
- ఆరోగ్యానికి శ్రేష్టం అంటున్న వైద్యులు
- మార్కెట్‌లో భలే డిమాండ్



తాటి ముంజలు



ముంజలు కోసిస్తున్న గీతకార్మికుడు

పరకాల: ఆరోగ్యానికి తాటి ముంజలు ఎంతో శ్రేయష్కరం. వేసవి వచ్చిందంటే ముంజలంటే ఇష్టపడని వారు ఉండరు. ముంజల కోసం గ్రామాల్లో మైళ్ల దూరం వెళ్లి తాటి వనాల నుంచి తెచ్చుకొని కుటుంబ సభ్యులందరూ తింటూ ఆనందంగా గడుపుతారు. పేరుకు పట్టణమైనా ఊరుచుట్టు మాత్రం పల్లె వాతావరణమే తలపిస్తూ తాటి వనాలకు కేరాఫ్‌గా మారుతోంది పరకాల పట్టణం. మాదారం, సీతారాంపురం, పైడిపల్లి, కామారెడ్డిపల్లి, దమ్మన్నపేటలో తాటివనాలు కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నాయి. తాటికల్లుతో పాటు వేసవి కాలంలో ముంజలు పుష్కలంగా లభిస్తున్నాయి. పట్టణ ప్రజలే కాకుండా దూర ప్రాంతాల నుంచి కల్లు మండువల వద్దకు చేరుకొని ముంజలు ఇంటికి తీసుకెళ్తున్నారు. కొందరైతే ముంజలు తినడాకే ప్రత్యేకంగా కల్లుమండువల వద్దకు చేరుకొని డబ్బులు చెల్లించి ముంజలు తింటున్నారు. కొసిందే ఆలస్యం కొందరు పుష్టిగా లాగిస్తున్నారు. వాస్తవానికి మద్యం సేవించి అనారోగ్యం కొనితెచ్చుకోవడం కంటే ప్రకతి పరంగా లభించే తాటికల్లుతో ఎంతో శ్రేయస్కారం అని వైద్యులు సైతం చెప్పడం సూచిస్తున్నారు. ఆరోగ్యపరంగా ముంజాలు తింటే ఎంతో మంచిదని వైద్యులు చెప్పుతుండడంతో యువకులు ముంజలు తినేందుకు క్యూ కడుతున్నారు.

పుష్కలమైన పోషక పదార్థాలు

ఆరోగ్యానికి ముంజలు మేలు చేస్తాయి. కొబ్బరి నీళ్ల కంటే లేత తాటి ముంజలో ఉండే కొద్దిపాటి నీరు ఊరిస్తున్నాయి. ముంజల్లో ప్రొటిన్లు, పోషక పదార్థాలు అధికంగా ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడిస్తున్నారు. గర్భిణులు ముంజలు తినడం వలన నీరు అధిక శాతం ఉండి జీర్ణశక్తిని పెంచుతుందని అంటున్నారు. అధిక బరువును తగ్గించి ఎసీడీటీ సమస్య తగ్గింస్తుందని తెలుపుతున్నారు.

ముంజలతో చలువ

ఆరోగ్యగానికి ఎంతో మేలు చేసే ముంజల సీజన్‌లో కల్లు కంటే ఎక్కువగా ముంజలకే డిమాండ్ ఉంది. పిల్లలు కూడా తినడం వలన వారిలో జీర్ణ శక్తి పెరుగుతుంది. ముంజలు తింటుంటే చిన్నప్పటి జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయి. ఇక్కడి వచ్చినవారు అడిగితే కాదనకుండా ఎండల్లో కష్టమైన చెట్టు గోలలు తెంపిస్తున్నాం. పిల్లలు చాలా ఇష్టపడి తింటున్నారు.

- దొమ్మాటి సదానందం, గీత కార్మికుడు

ఎండాకాలం సీజన్‌లో లభించే తాటిముంజలు ఆరోగ్యానికి చలువ అంటున్నారు.

బీజేపీ, బీఆర్‌ఎస్‌కు గుణపాఠం చెప్పాలి

- ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ వెంకటనారాయణ



మాట్లాడుతున్న వెంకటనారాయణ

నడికూడ : బీజేపీ, బీఆర్‌ఎస్‌ను ఓడించి గుణపాఠం చెప్పాలని ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకటనారాయణ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. 10 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంపై అధికారం చెలాయించిన బీజేపీతో పాటు రాష్ట్రంలో 90 శాతం జనాభా ఉన్న బడుగు, బలహీన వర్గాల ప్రజలను ఆర్థికంగా, సామాజికంగా అణిచివేసిన బీఆర్‌ఎస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ చందా మల్లయ్య, డాక్టర్ నల్లాని శ్రీనివాస్, డాక్టర్ సుధాకర్, ఓబీసీ నాయకులు బొమ్మ చంద్రమౌళి, నాగగాని కుమారస్వామి, వాంకే రాజయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి



మాట్లాడుతున్న సంజీవరావు

శాయంపేట : 13వ తేదీన జరగనున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండలంలోని 42 పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని ఎన్నికల మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఫణిచంద్ర అధ్యక్షతన సమీక్ష నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, ర్యాంపు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధులకు హాజరవుతున్న సిబ్బందికి భోజన వసతి, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుభాషిణి, పంచాయతీ కార్యదర్శులు, బూత్‌లెవల్ అధికారులు, రేషన్ డీలర్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

హామీలు మరిచిన కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి



దామెర : బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నాయకులు



పరకాల : ప్రచారం చేస్తున్న నాయకులు

దామెర : అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరిచిన కాంగ్రెస్ పార్టీని లోక్‌సభ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని దుర్గంపేట్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బుధవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ధర్మారెడ్డి కండువాకప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల అమలులో విఫలమయ్యిందని ఆరోపించారు. బీఆర్‌ఎస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనాలోచిన నిర్ణయం వలన బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన వారు త్వరలోనే పశ్చాత్తాపం పడుతారని, బీఆర్‌ఎస్‌కు పూర్వవైభవం రానుందని జోస్యం చెప్పారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. చెల్పూరి చంద్రయ్య, మోతే శ్రీనివాస్, ముదురుకోళ్ల రాజశేఖర్ చేరినవారిలో ఉన్నారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు రాము, వీరేశం పాల్గొన్నారు.

ఆత్మకూరు : వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ 10 ఏళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు.

పరకాల: వరంగల్ ఎంపీగా బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని బీఆర్‌ఎస్ 19వ డివిజన్ అధ్యక్షుడు బొట్ల నరేష్ కోరారు. 19వ డివిజన్ పరిధిలోని 47వ బూత్‌లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

దళితులను మోసంచేసిన రాజయ్య



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

వేలేరు : మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య దళితులను రాజకీయంగా మోసం చేశారని కాంగ్రెస్ మండల నాయకుడు కొయ్యడ రాజు విమర్శించారు. బుధవారం మండలంలోని పీచరలో విలేకరులతో మాట్లాడారు. దళితబంధు పథకంలో పీచర గ్రామంలో 13 మంది లబ్ధిదారుల నుంచి మాజీ ఎమ్మెల్యే రాజయ్య రూ.2 లక్షలు తీసుకున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ టికెట్లు అమ్ముకున్నాడని ఆరోపించారు. దానికి తానే ప్రత్యక్ష సాక్షానని, లక్షరూపాయలు రాజయ్యకు ఇవ్వనందునే తనకు సర్పంచ్‌గా అవకాశం ఇవ్వలేదని అన్నారు. ఈ ఆరోపణ అబద్ధమని బీఆర్‌ఎస్ నాయకులు నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమని అన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి కేవలం తన భూములకు ధరలు రావడం కోసమే డబుల్ రోడ్డు నిర్మించాడని ఆరోపించారు. మండల అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే కడియం శ్రీహరితోనే జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ జల్తారి సంపత్, గ్రామశాఖ అధ్యక్షుడు మంతపురి రాజు, నాయకులు శ్రీనివాస్, మహేందర్, అనిల్, సమ్మయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ సభకు తరలివెళ్లిన శ్రేణులు



ఆత్మకూరు : సభకు వెళ్తున్న బీజేపీ నాయకులు

దామెర : వరంగల్ నగరంలో బుధవారం నిర్వహించిన బీజేపీ సభకు మండల వ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. జిల్లా ప్రధానకార్యదర్శి కొండి జితేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు గురిజాల శ్రీరాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజు, ప్రధానకార్యదర్శులు వేల్పుల రాజ్‌కుమార్, గన్ను సతీష్, నియోజకవర్గ కోకన్వీనర్ మాదారపు రతన్‌కుమార్, నాయకులు సూర చందర్, పెంచాల జగన్, చుక్క మహేందర్‌తో పాటు తదితరులు వెళ్లినవారిలో ఉన్నారు.

ఆత్మకూరు : వరంగల్‌లో బుధవారం జరిగిన బీజేపీ సభకు మండలం నుంచి ఆ పార్టీ నాయకులు తరలివెళ్లారు. కోఆర్డినేటర్ రాజవీరు, మండల అధ్యక్షుడు రాజు, ప్రధానకార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు బుచ్చిరెడ్డి, పైడి తరలివెళ్లినవారిలో ఉన్నారు.

ఘనంగా పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు



ఎల్కతుర్తి : కేక్ కట్‌చేస్తున్న నాయకులు



కమలాపూర్ : కేక్ కట్ చేస్తున్న ప్రణవ్

ఎల్కతుర్తి : రాష్ట్ర రావాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ 56వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఎల్కతుర్తి మండల కేంద్రంతో పాటు భీమదేవపల్లి మండలం ముల్కనూరులో బుధవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి సంబురాలు జరుపుకొన్నారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అంతకు ముందు కొత్తకొండ వీరభద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముల్కనూరులో అన్నదానం చేశారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, నాయకులు సంతాజీ, అశోక్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, మహేందర్, సుమన్‌గౌడ్, బాబురావు, నవీన్, సురేందర్, వెంకటేశ్, స్వరూప, రమేష్, వెంకటరమణ, ప్రకాశ్, చంద్రశేఖర్‌గుప్తా, రవీందర్, మహేష్, భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.

కమలాపూర్ : రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వొడితల ప్రణవ్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు రవీందర్, రమేష్‌గౌడ్, చరణ్‌పటేల్, ఐలయ్యగౌడ్, ప్రభాకర్, రాజిరెడ్డి, శ్రీనివాసరావు, వంశీధర్‌రావు, భిక్షపతి, శివకృష్ణ గౌడ్, అశోక్, పర్శరాములుగౌడ్ పాల్గొన్నారు.

పంటపొలంలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

కమలాపూర్ : పంటపొలంలో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. ఈ సంఘటన మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు వారం రోజుల క్రితం మతిస్థిమితం లేని ఓ గుర్తు తెలియని వృద్ధుడు (70) ఉప్పల్-దేశరాజుపల్లి గ్రామాల మధ్యలో గల బ్రిడ్జి సమీపంలోని పంట పొలాల్లో తిరుగుతూ గీత కార్మికులకు కనిపించాడు. వారు అతడిని చూసి ఎండలో ఎందుకు తిరుగుతున్నావు, ఇంటికి వెళ్లిపో అని చెప్పినట్లు తెలిపారు. కానీ ఆ వృద్ధుడు ఇంటికి వెళ్లకుండా ఆ ప్రాంతంలోనే తిరుగుతూ వడదెబ్బ భారినపడి మృతిచెంది ఉండవచ్చని భావిస్తున్నామని ఆయన తెలిపారు. మృతదేహం బాగా కుళ్లిపోయి భరంచలేని దుర్వాసన వస్తోందని వెల్లడించారు. ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

రాహుల్‌గాంధీ ప్రధాని కావడం ఖాయం



ఆత్మకూరు : మాట్లాడుతున్న రేవూరి ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి



పరకాల : ప్రచారం నిర్వహిస్తున్న అనిత



కమలాపూర్ : మాట్లాడుతున్న ప్రణవ్



శాయంపేట : మాట్లాడుతున్న భిక్షపతి

ఆత్మకూరు : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీతో గెలుపొంది కేంద్రంలో అధికారం చేపట్టబోతోందని, రాహుల్‌గాంధీ ప్రధాని కావడం ఖాయమని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మండల కేంద్రంతో పాటు గుడెప్పాడ్, చౌళ్లపల్లి గ్రామాల్లో బుధవారం కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. సోనియాగాంధీ దయతో ఆవిర్భావించిన తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ పేరుతో కేసీఆర్ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి అప్పుల తెలంగాణ మార్చాడని విమర్శించారు. రాహుల్ గాంధీ కుటుంబం త్యాగాలకు మారుపేరుగా నిలిచిందని, రాహుల్‌గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. ప్రధాని నరేంద్రమోదీకి కార్పొరేట్ కంపెనీలపై ఉన్న ప్రేమ దేశ ప్రజల మీద లేదన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, భూ పంపిణీ, ఉపాధి హామీ పథకంతో పాటు తదితర పథకాలకు శ్రీకారం చుట్టిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. గుడెప్పాడ్‌లో మాజీ కోఆప్షన్ సభ్యుడు బాబుమియా తదితరులు కాంగ్రెస్‌లో చేరగా ఆయన కండువా కప్పి ఆహ్వానించారు. కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, ఎంపీ అభ్యర్థి కడియం కావ్య, నాయకులు దొమ్మాటి సాంబయ్య, మాజీ ఎమ్మెల్యే భిక్షపతి, సుధాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రమేష్, పీఏసీఎస్ చైర్మన్ రవీందర్‌గౌడ్, రాజు, రజనీకర్, వాసు, కుమారస్వామి పాల్గొన్నారు.

శాయంపేటలో..

శాయంపేట : వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి తోట భిక్షపతి కోరారు. మండలంలోని ప్రగతిసింగారంలో బుధవారం హమాలీ కార్మికులతో సమావేశమై మాట్లాడారు. ఈనెల 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ పార్టీ బీజేపీని ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. అనంతరం హమాలీ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బొట్ల రాజు, అధ్యక్షుడిగా తాళ్ల తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా భోగి రమేష్, సహాయ కార్యదర్శులుగా మాదారపు శ్రీనివాస్, రేవూరి సురేష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కొయ్యాడ ఓంప్రకాశ్, కార్యవర్గ సభ్యులుగా కొయ్యడ విజయ్‌కుమార్, గుజ్జుల చంద్రమోహన్, శ్రీను, వెంకన్న, భిక్షపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బత్తిని సదానందం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జక్కు రాజు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి అనుకారి అశోక్, నాయకులు ఉస్మాన్, రాములు పాల్గొన్నారు. అంతకుముందు పత్తిపాక గ్రామంలో ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాశ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ ఐలయ్య, నాయకులు జంగారెడ్డి, వలిహైదర్, కృష్ణమూర్తి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

పరకాలలో..

పరకాల : వరంగల్ ఎంపీగా కడియం కావ్యను గెలిపించి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ ఋణం తీర్చుకోవాలని పరకాల మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని 36,37,38,39,42,64వ బూత్‌లలో బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మోడల్ ఈవీఎం చూపిస్తు చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, నాయకులు సోదా రామకృష్ణ, మహిళలు పాల్గొన్నారు.

కమకలాపూర్‌లో..

కమలాపూర్ : ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బుధవారం కమలాపూర్, గూడూరు, నేరెళ్ల గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల ప్రదేశాల వద్దకు వెళ్లి కూలీలను ఓట్లు అభ్యర్థించారు. అనంతరం కమలాపూర్ మాజీ ఉపసర్పంచ్ మౌటం రమేశ్, ముదిరాజ్ సంఘం నాయకులు మౌటం రవి, మౌటం పోచెందర్, ఏకలవ్య సంఘం అధ్యక్షుడు దేవరాజు రమేశ్, ఉపాధ్యక్షుడు దేవరాజు కుమారస్వామి కాంగ్రెస్‌లో చేరగా ఆయన కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్, రమేశ్‌గౌడ్, చరణ్‌పటేల్, ఐలయ్యగౌడ్, ప్రభాకర్, రాజిరెడ్డి, శ్రీనివాసరావు, వంశీధర్‌రావు, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో రాజకీయ పార్టీల ప్రచారాలు



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు

రాయపర్తి: మండలకేంద్రంతోపాటు మండలంలోని గ్రామాల్లో పలు రాజకీయపార్టీల నాయకులు బుధవారం ప్రచారం నిర్వహించారు. బుధవారం మండలంలోని పెర్కవేడు గ్రామంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో తొర్రూరు బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యానాయక్, గ్రామపార్టీ అధ్యక్షుడు తీగల సాయిలు, బండి కుమార్, సుతారి యాదగిరి, పుల్లూరు దామోదర్, వెంకన్న, కుమార్ తదితరులు పాల్గొన్నారు. బీఆర్‌ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో గ్రామపార్టీ అధ్యక్షుడు బొమ్మెర వీరస్వామి, జాజునాయక్, చిన్నాల రాజబాబు, బండి రాజబాబు, మాకినేని కృష్ణారావు, సుధాకర్, పెద్ద వీరస్వామి, వెంకన్న, రాజు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడే పార్టీలకే మద్దతు



సమావేశంలో పాల్గొన్న విద్యార్థి సంఘాల బాధ్యులు

నర్సంపేట: భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే కాంగ్రెస్ పార్టీకే తమ మద్దతు తెలుపుతున్నట్లు ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు కల్యాణి, మమత, సుస్మిత తెలిపారు. ఈ మేరకు పట్టణంలో బుధవారం ఐక్య విద్యార్థి మహిళా విభాగం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మహిళలకు పూర్తిస్థాయిలో రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ రిజర్వేషన్ ఎత్తివేయడం కోసం కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని తెలిపారు.